

గుట్టుతెలుసుకో చెట్టుబతుకో!

అవసరాల రామకృష్ణారావు

ఎవరూ, ఆ బల్లగుద్ది చెబుతున్నది మా గురుమూర్తే! వీడికింత వాగ్ధాటి ఎప్పుడు వచ్చింది చెప్మా! లోకంలో ఎవడికయినా ఏ పరిస్థితిలో అయినా గురుస్థాయికి ఎగ బ్రాకగలడని ముందే ఊహించి వీడికీ పేరు చిన్నప్పుడు పెట్టేరు కాబోలు! లేక పోతే ఇంత పెద్ద పబ్లిక్ మీటింగ్ లో యింతమంది ధనికులూ, రాజకీయనేతలూ వేజీని అలంకరించి ఉండగా గొంతెత్తి మాట్లాడమే గొప్ప. వాళ్ళనే దెబ్బ తియ్య డమూ!

"కాబట్టి ఓ సోదర సోదరీమణులారా! మరచిపోకండి. ఇది వనమహోత్సవ వారోత్సవం. ఇంటికి వెళ్ళగానే తలో చెట్టూ నాటుకోండి. చెట్ల ఉపయోగం నేనిప్పుడు కొత్తగా చెప్పవలసిన అవసరం లేదు. మనకి కూడూ, గుడ్డా, కొంపా అమర్చేది చెట్టు తల్లే కదా! మన పూర్వీకులు ఆకూ అలమూ తిని బతికేవారు. మన మాతాత అందరూ వనచరులే అని సైన్సు చెబు తోంది. మన పెద్దలు మొల చుట్టూ ఆకులు చుట్టుకునేవారు. అవి కూడా మానేశాడు మన శివుడు. ఆకులు కూడా తినడం ఎందు కని అపర్ణ అనిపించుకుంది మన పార్వ తమ్మ. పుణ్యభూమిలో పుట్టిన మన దేశ ప్రజలు చెడిపోకుండా అదేస్థితిలో యిప్ప టికీ ఉండేలాగ మన నాయకులు కృషి చేస్తున్నారు. దేశంలో మూడొంతుల జనం చెట్ల నీడనే చిరునవ్వుతో యిప్పటికీ కాల క్షేపం చెయ్యడం. ఓహో, ఎంత కమనీయ దృశ్యం! పైన పక్షులూ, కింద అనాథ పక్షులూ అని కీట్స్ వాళ్ళంటే మనకేం పోయింది? క్రమంగా మన దేశ ప్రజ యావన్మందీ అక్కడికే చేరుకునే స్వర్ణ యుగం ఎప్పుడు రానున్నదో! కవులు కీర్తించిన, దేశ సేవకులు గుర్తించిన, యీ హరిత విప్లవంలో ప్రతివ్యక్తీ ఒక హరియై తనకు తానుగా పునరంకితం కావాలి. కావున ఓ మహా జనులారా! చెట్టుతో ప్రతిమనిషీ చట్టా పట్టాలు వెయ్యాలి. చెట్ల గుట్టుమట్లు ఎవరికి వారు తెలుసుకుని కాలగొట్టుకోవాలి. 'ఇంటా బయట చెట్టు' కార్యక్రమంలో యీ క్షణం మొదలు పురజను లందరూ...."

గురుమూర్తి ఉపన్యాసం ఓ కోతి అయితే నేనిప్పుడు చెప్పిన భాగం ఆ కోతి తోక చివరి కుచ్చులో ఓ వెంట్రుక! ఆ వ్యంగ్య వైభవం చూసి వాడి ఫ్రెండుగా ఎంతో గర్వం కలిగింది నాకు. తిరిగి వచ్చేస్తుంటే భుజంమీద బరువుగా చెయ్యి వేసి పలకరించాడు. అంతే కాదు. హోట ల్‌కి తీసికెళ్ళి మసుగా మేపితేగాని వదిలి పెట్టలేదు. మంచి బ్రూ కాఫీలు పట్టించి, ఖరీదైన సిగరెట్లు ముట్టించి పార్కులో కూచున్నాం. రెండేళ్ళు ఆ పూర్కించి బదిలీఅయి వెళ్ళిపోయాను. మళ్ళీ మరో ఫ్రెండ్ పెళ్ళికొచ్చి యిదే చూడ్డం వాణ్ణి. అదంతా వడ్డీతోసహా తీర్చేశాడు వాడు. ఈ కొద్ది కాలంలో బాగా డబ్బు చేసు కున్నట్టు వాడు పెడుతున్న ఖర్చే తెలియ జేస్తోంది. అదే మరోలా అన్నాను.

"ఎంత యెదిగిపోయావ్‌రా మూర్తీ."

"ఎదగడంకాదు. నా మొహంకాదు.. మరేం చెయ్యలేక నేనే నా బాగుపడదామని తెగించేశాను - అంతే."

ఆంధ్రజ్యోతి

సచిత్ర వార పత్రిక

1981 రౌద్రి సంక్రాంతి కథల పోటీ

రూ. 3000/- బహుమతులు

రౌద్రి 1981 సంక్రాంతి సందర్భంగా, ఆంధ్రజ్యోతి సచిత్రవారపత్రిక కథల పోటీ నిర్వహిస్తోందని తెలియజేయడానికి సంతోషిస్తున్నాము. రచయితలూ, రచయిత్రులూ సంక్రాంతి కథల పోటీలో పాల్గొని మాతో సహకరించవలసినదిగా కోరుతున్నాము.

మొదటి బహుమతి రు. 1,500/-
రెండవ బహుమతి రు. 1,000/-
మూడవ బహుమతి రు. 500/-

కథల పోటీలో పాల్గొనువారు పాటించవలసిన నిబంధనలు :

1. కథ తెలుగు జీవితానికి సంబంధించినదై వుండాలి. అనువాదాలు, అనుసరణలు స్వీకరింపబడవు.
2. 10, 12 అర ఠావులకు మించిన పెద్ద కథలు స్వీకరింపబడవు.
3. కథ తమ స్వీయ రచన అని, అముద్రితమనీ వ్రాతపూర్వకమైన హామీతో సంతకం చేసి కథతోపాటు పంపాలి.
4. కలం పేరు కాక, అసలు పేరు, పూర్తి చిరునామా యివ్వాలి.
5. పోటీకి పంపిన కథలు తిప్పి పంపబడవు. స్టాంపులు అంటించిన కవర్లు కథతోపాటు పంపనవసరం లేదు.
6. "ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక, 1981 రౌద్రి సంక్రాంతి కథల పోటీకి" అని కవరుమీద స్పష్టంగా వ్రాయాలి. పోటీలో బహుమతికి యోగ్యమైనవిగా కథలను ఎన్నుకునే విషయంలో ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక సంపాదక వర్గం నిర్ణయమే తుది తీర్పు. ఈ విషయమై ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు.
7. బహుమతి పొందిన కథలూ, వాటి వివరాలు సంక్రాంతి సంచికలో ప్రకటిస్తాము. బహుమతికి ఎన్నుకున్న కథలేగాక ప్రచురణకు యోగ్యమైనవని భావించిన కథలు కూడా ఎన్నుకుని వీలువెంబడిని ప్రచురిస్తాము.

కథలు చేరవలసిన ఆఖరు తేదీ : 30, నవంబరు 1980

ఎడిటర్,
ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక,
పోస్టు బాక్సు నెం. 712,
విజయవాడ-520 010 కి పంపాలి.

—ఎడిటర్

విరతగా వినడమే నాలాంటి వాడు చెయ్యగలిగింది.

"అవున్రా.... నీతో చెప్పుకోడానికి నాకేం! ఎలాంటి పరిస్థితి నయినా డబ్బుగా మార్చుకోగల రాజకీయ పాఠం వొంట పట్టించుకున్నాను. పాపం మన దేశ ప్రజని యెల్లకాలం జంతువుల్లా బలిచెయ్యడానికి గొప్ప కృషి చేస్తున్నారు. వాళ్ళకి బుద్ధీ, జ్ఞానం అనే రెండు బ్రహ్మాస్త్ర పదార్థాలు అందకుండా మన రాజకీయవాదులు గొప్ప ప్రజాసేవ చేసి పారేస్తున్నారు. ఇలాంటి సమయంలో నాలాంటి దళారీలకి కాక మరి ఎవరికి గిరాకీ!" నాడివైపే చూస్తున్నాను. అలా చెప్పుకుపోతున్నాడు.

"మన భారతీయ సోదరులు మంచి ధైర్యం ఉన్న వాళ్ళులే. వాళ్ళకి ఒక్కటే ధీమా అనుకుంటాను- దేశానికి మూడు వైపుల సముద్రమూ ఓ వైపు కొండలూ కదా. ఏదైనా అపాయం ముంచుకొస్తే హాయిగా దిగిపోవడానికి కనుచూపు మేరలో గంగ, అలాకాదు, బతికుండాలంటే ఎంచక్కా కొండమీదకి పారిపోవచ్చు. లేదురా యిటువంటి భూమి యింకెందు!"

"ఎంత సీరియస్‌గా చెబుతున్నా నీ సెన్సాఫ్ హ్యూమర్ వదలవు కదా!" "అది లేందే బతుకేముందిరా బడాభా ! పరమాన్నం ఎంత చప్పగా ఉన్నా ఒక్క జీడిపలుకు పంటికి తగిలితే చాలదూ! నన్ను అడ్డు పెట్టక, చెప్పింది వింటూ నువ్వే ఆలోచించు. నీ నాటుకు నువ్వే చూడు- స్వతంత్రం రాకముందు కల్లు తాగడం ఓ తప్పుపనిగా భావించేవారు. ఊరి చివర ఎక్కడో ఏడిసేవి కల్లు పాకలు. స్వతంత్రం వచ్చాక యిన్నేళ్ళకి మన దేశంలో ప్రగతి పథంలో ప్రసరించేది మద్య వ్యాపారం ఒక్కటే. మెదడుకి మేత వేసే లైబ్రరీలు కొన్ని గంటలే తెరచి ఉంటాయి. ఎంతో అవసరమైన దుకాణాలూ, పోస్టాఫీసులూ, బ్యాంకులూ కూడా పరిమిత కాలంలోనే పనిచేస్తాయి. ప్రాణాల్ని రక్షించే మందులు దొరికే షాపులు కూడా రాత్రింబవళ్ళు తెరచి ఉండవు. ఏటేటా షాపుల సంఖ్య పెంచుకుంటూ ఇరవై నాలుగ్గంటలూ ప్రజాసేవలో అంతరీనమైనవి దేశంలో ఒకటే ఒకటి- అవి వీరపత్నులూ బ్రాందీ షాపులు! పూర్వం వీరమాతలూ ఉండేవారు. ఇప్పుడెక్కడ చూసినా సారామాతలూ, సారా పత్నులూ ఎంచేతనంటావ్? తనకు ఓటు వేసి గెలిపించిన ప్రజ ఎక్కడ ఇబ్బందిపడిపోతారో అని ప్రభుత్వమే చక్కగా సారాయి దుకాణాలు నిర్వహిస్తోంది. అంతే కాదు. ముఖ్యావసర వస్తువు లయిన బియ్యం, పంచదారా, కిరసనాయిలూ, సిమెంటూ

యిలాంటి వాటిధర ఎంత పెరిగినా. అసలు దొరకకపోయినా సర్కారువారు పట్టించుకోరు. తాము సప్లై చేసే సారాయి సబ్సిడీ రేటు మాత్రం పైసా పెరక్కుండా ఎంతో జాగ్రత్త తీసుకుంటోంది. ప్రజలు తాము పిచ్చివాళ్ళుగా ఉండాలని నిశ్చయించుకున్నంత కాలం ప్రజా నాయకులు దపిడీదారుగా మారడంలో ఆశ్చర్యం లేదు. అందుకనే విచక్షణ పెరగకుండా, విప్లవాలు రేపకుండా, తను పాలించే ప్రజ ఎలకాలం తప్ప తాగి పడుంటాలని ప్రభుత్వం అన్ని 'ముందు జాగ్రత చర్యలూ' తిసుకుంటోంది."

నిశ్శబ్దంగా వింటున్నాను నేను. వరసగా సిగరెటు తగలేస్తూ .... "ఇప్పుడు జరుగుతున్న దేమిటో దానిమీద ప్రజా దృష్టి కేంద్రీకృతం కాకుండా 'గుప రాజ్యం నాటి స్వర్ణయుగం' వైపో, వచ్చే పదేళ్ళలో ప్రతి కన్యకీ ఒక భర్త పథకం వైపో మరలిసుంది. ప్రసుత సమస్యలు పక్కకి పెట్టి. ప్రతి జిల్లాలోనూ సీమ సంముల పెంపకం' 'గిరిజన క్రీడల కోసం అయిదుకోటు మంజూరు' లాంటివి ఎవరికి అంమబడిలో లేని విషయాల్లో ఎంతో ప్రాధాన్యత ప్రకటిస్తుంది. ఒరే. ఒక్కటి చెబుతావిను. జోలపాట పాడుతున్న వారిది కాదు. ఎప్పటికీ మెలుకువరాని దద్దమ్మలది తప్పు".

"అయితే మనలాంటి వాళ్ళం ఏం చెయ్యాలి?"

"ఏం చేయ్యలేక ... వీళ్ళని ఎడ్యుకేట్ చెయ్యలేక .... ఈ మందలో మనం కూడా కలిసిపోలేక .... ఇవతలికి వచ్చేశామనే యింత సేపూ ఈ ఏడుపు. ఆఖరికి మనం కూడా వీళ్ళని ఎక్స్‌ప్లాయిట్ చేసున్నామనే పాపం చింతే యిలా అప్పుడప్పుడు మాటల ఘంటలు కక్కడానికి కారణం."

గురుమూర్తి తను లేచి నాకు చెయ్యి అందించాడు

"పద. ఎన్ని చెప్పుకుంటే తరిగేను యిది?"

"మనుపు డల్‌గా వుండేవాడివి. ఇప్పుడు కబుర్లు నేర్చేవ్."

"అవును. కావలసినంత కరెన్సీ చేరితే కబుర్లకేం లోటు.

మిగిలేవి అవే!" దార్లో యిక వుండబట్టలేక నిలదీశాను.

"ఉన్నట్లుండి యింత డబ్బు యెప్పుడు సంపాదించావని?"

"చెప్పేనుగదా. ప్రజల అమాయకత్వమే ప్రభుత్వానికి పెట్టుబడి అని! కొల్లగొట్టడం కోటి రకాలు. ఒక్క ఉదాహరణ మాత్రమే నీకు యిస్తాను. అదైనా

కార్టూన్ కవిత

....లో-శత్రువు....

నీటి రంగుల చిత్రం అది-
నీటిని తగలనీయకు
చెరిగిపోతుంది-
రాజకీయ పార్టీ అయినా అది
రాజకీయాలు ప్రవేశిస్తే
చెదిరిపోతుంది

—నీలాప్రియ

వనమహోత్సవ వారం గనక. దానికి సంబంధించినదే. విను. సాధారణంగా స్కూళ్ళముందు. కాలేజీలముందు మామిడి తోటలు పెంచుతారు. ఎందుకో ఆలోచించావా? లెక్చెరరు పని చేస్తున్నావ్‌గా చెప్పు."

"దానికి లెక్చరర్ పని చెయ్యక్కర్లేదు. ఎవడైనా చెప్పగలడు మా కాలెజీ ఆవరణలోకూడా మామిడితోట వుంది. ఎందుకంటే ఏం చెబుతాం లక్ష ఉపయోగాలు. చల్లటి నీడ నిస్తాయి. స్టూడెంట్సు క్లాసులు లేనప్పుడు కూచుని కబుర్లు చెప్పుకుంటారు వాటి కింద ...."

"నిజమే, నువ్వు ఎన్ని ఊహించగలవో అన్నీ ఊహించి చెప్పు. 'చెట్టు- దాని ఉపయోగములు' మీద వ్యాసం రాయించావనుకో స్టూడెంట్స్ నుంచి ఎన్ని పాయింట్స్ ఎక్స్‌పెక్ట్ చేసావో అన్నీ చెప్పెయ్యి."

మధ్యని నన్నడుగుతాడేమిటని నాకు ఒళ్లు మండింది. అయినా అణచుకుని. ఓ పది పదిహేను లాభాలదాకా వివరించాను.

"నువ్వు మరచిపోయిందిమరొకటుంది. చెప్పిన దాంలో తప్పుకూడా ఒకటుంది. రెండింటికీ సంబంధముంది. ఆట్టే కంగారు పడక చెప్పింది ఫాలో అవు. ఏటా కాసే మామిడి పళ్ళ వల్ల కాలేజీకి ఆర్థికంగా లాభం అని చెప్పేవు అంత కంటె ఆసంబద్ధం ఉందా! ఎంత కట్టు దిట్టమైన కాపలా వుంచినా కోతుల్లాంటి కుర్రాళ్ళని కంట్రోలు చెయ్యడం యెవడితరం? చెటున యిలామామిడిపిందె కనబడిందో లేదో స్టూడెంట్స్ చూపు యెప్పుడూ అక్కడే కదా. రాయి విసరని కుర్రాడిది పాపం! తనదికాని వస్తువు పై యెంత మోజు వుంటుందో చెప్పడానికి యిదొక ట్రెయినింగ్ సెంటర్ కాదంటావా?"

"ఇదే చెట్టు వలన ఓ ప్రయోజనమేనా?"

"అని నే నన్నానా! కొంచెం దృష్టి ముందుకి మరలించు అక్కడ యాస్బెస్టాస్ షెడ్సు అనబడే కాసురూములు వున్నాయికదా! ఎప్పుడూ సిమెంటు రేకులూ వేయిస్తాము. స్టాబ్సు చేయించరు తగిన ఫండ్సు లేవనే సాకుతో. ఎందుకో ఆలోచించావా?"

"మనం యిప్పుడు చెట్ల గురించి మాట్లాడుతున్నాం!"

"అదే యిప్పుడు నే చెప్పేది వయసొసున్న కుర్రాళ్ళు బలంగా చెట్లమీదకి విసిరిన రాళ్ళు అక్కడే వుండవుకదా. పక్కనున్న షెడ్స్‌మీద పడతాయి. అవి పగులుతాయి. ఏటా సిమెంటు రేకులు తిరగేయించాలి. అవి ఎవరో ఓ బిజినెస్ మేన్ సప్లై చెయ్యాలి గదా! అందులో పాలకవర్గానికీ, సప్లైదారుకీ ఫిఫ్టీ ఫిఫ్టీ కమిషన్. ఊరికే వచ్చే ఈ వార్షికం ఎవడొద్దులు కుంటాడు! చెట్టుని నమ్మి. చెడిపోయిన వాడున్నాడా? దేర్‌ఫోర్ తలో చెట్టూ నాటండి"

"రిడిక్యులస్. అలా జరుగుతుందనే స్కీముతో కాలేజీల కాంపౌండ్లలో తోటలు పెంచుతున్నారంటే నమ్మడం కష్టం."

"ముందు ఆ వుద్దేశం లేకపోవచ్చు కాని కన్నుగప్పే పద్ధతి ఒకటి కళ్ళపడ్డాక దోపిడీదారు యిక వెనకంజ వెయ్యడు. అందుకనే తోటల అంచు క్లాసు రూముల పై కప్పు సాధారణంగా సిమెంట్ స్లాబ్ వెయ్యబడి ఉండదు. ఇంతకీ యీ చెట్టు చరిత్ర మన వ్యవస్థలో ఎంత మోసం ఉందో చెప్పక చెబుతోంది. అది కూడా చెట్టు వలన ఓ ఉపయోగమే! కావున ఓ పురజనులారా, నేడే ఓ చెట్టు నాటుడు!" అనే వాడి మాటకి పైకి నవ్వూ, లోపల ఏడుపూ ఒకేసారి వచ్చింది! ●